ప్రజాశక్తి

మంగళవారం 2 డిసెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

భోగాపురం విమానాశ్రయానికి దారులేవీ?

- విఎమ్ఆర్‌డిఎ 7 రోడ్లకూ అతీగతి లేదు..
- కోస్టల్ హైవేకు తొలగని ఆటంకాలు
- డిసెంబర్ చివరిలో లేదా జనవరిలో తొలి విమానం ఎగిరే అవకాశం అంటూ ప్రభుత్వ ప్రచారం...
- ఇప్పటికే 92 శాతానికి పైగా పూర్తయిన పనులు
- దేశంలోనే అతి పొడవైన 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం

ప్రజాశక్తి-గ్రేటర్ విశాఖ బ్యూరో : ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్న మాట నిజమే... ఇప్పటికే 92 శాతం పనులు పూర్తి కాగా, డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో టెస్ట్ ఫ్లైట్ రైడ్ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గడువులోగా విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయడం మంచి పరిణామమే.. అయితే మౌలిక వసతుల ఏర్పాటు ఎక్కడ జరిగింది అన్నదే ఇప్పుడు ప్రశ్న.. విఎమ్ఆర్‌డిఎ ఆధ్వర్యంలో రూ.150 కోట్లతో 7 రహదారుల నిర్మాణం ఈ భోగాపురం విమానాశ్రయానికి అనుగుణంగా ఎక్కడ చేపట్టారు?. కోస్టల్ హైవే నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. రోడ్లు లేకుండా విమానాశ్రయం పూర్తయితే లాభం ఏమిటంటూ ఎయిర్ ట్రావెలర్స్ ఒక వైపు ఆందోళన చెందుతున్నారు. విశాఖ మెట్రో రైలుకూ అతీగతీ లేదు.

దేశంలోనే పొడవాటి రన్ వే....

దేశంలోనే అతి పొడవైన రన్‌వేలలో ఒకటిగా నిలిచేలా 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం దాదాపు 99 శాతం పూర్తయింది. టెర్మినల్ భవనం 90 శాతం, ఎటిసి టవర్ 72 శాతం పనులు పూర్తి చేసుకున్నాయి. మత్స్యాకారంలో (చేప) ఆకారంలో నిర్మిస్తున్న ఈ విమానాశ్రయం ఇంటీరియర్ డిజైన్‌లో ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టును జిఎంఆర్ సంస్థ నిర్మిస్తుండగా, ప్రస్తుతం 5,050 మంది కార్మికులు, ఇంజినీర్లు రేయింబవళ్లు పనిచేస్తున్నారు. విభజన హామీలలో భాగంగా, గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019లో ఈ విమానాశ్రయానికి శంకుస్థాపన చేశారు. అయితే, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వ హయాంలో పనులు 50శాతం జరిగినట్టు తెలుస్తుంది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు తిరిగి ఊపందుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు 'అల్లూరి సీతారామరాజు' పేరును ఖరారు చేశారు.

కనెక్టివిటీ విషయంలో వెనుకడుగు...

విశాఖ పోర్టు నుంచి మూలపేట పోర్టు వరకు ప్రత్యేక కనెక్టివిటీ రహదారి, విశాఖ-భోగాపురం మధ్య మెట్రో రైలు మార్గం వంటి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఈ విమానాశ్రయం పూర్తయితే ఉత్తరాంధ్ర పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి కీలకంగా మారుతుందని భావిస్తున్నారు.

వార్త మెయిన్ 3లో...

గాజు వంతెన ప్రారంభంలో ఎంపీ శ్రీభరత్, మేయర్, విఎంఆర్‌డిఎ చైర్మన్ తదితరులు

కైలాసగిరిపై గాజు వంతెన ప్రారంభం

ఘనంగా జివిఎంసి 20 వసంతాల వేడుక

8లో

జివిఎంసి 20 వసంతాల వేడుకలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

ఉక్కులో అవినీతిపై సిబిఐ విచారణ : సిఐటియు

వార్త మెయిన్ 3లో..

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

వార్త 2లో..

అన్నదాతల్లో తుపాన్ గుబులు

వార్త 4లో..

'కిరండూల్'కు తాత్కాలిక కోచ్

వార్త 2లో..

ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ ని ప్రారంభిస్తున్న విశాఖ కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలు

వార్త 7లో..

డెత్, రిటైర్మెంట్ పోస్టులు ఆప్కాస్‌లో నియమించాలి

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ధర్నా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి అన్ని విభాగాలలో ఉన్న మున్సిపల్ కార్మికుల డెత్, రిటైర్మెంట్ పోస్టులు, లాంగ్ ఆబ్సెంట్ పోస్టులను అప్కాస్ పద్ధతిలో భర్తీ చేయాలని, పెండింగ్ సమస్యలను, మినిట్స్ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నూకరాజు, ఉరుకుటి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వేలాది మందితో సోమవారం మహా ధర్నా నిర్వహించారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కమిషనర్ కేతన్ గార్గ్‌కు వినతి పత్రం అందించారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉద్యోగాలు ఆప్కాస్‌లో భర్తీ చేస్తామని, తమపరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొలగాని అప్పారావు, ఇ.ఆదినారాయణ, జెవై.నాయుడు, శ్రీను, గణేష్, వెంకటరావు, శ్రావణ్, ఎం.ఈశ్వరరావు, అనిల్, నాని, అప్పలరాజు, నాగరాజు, మీనాక్షి, సత్యవతి, రత్నం, కుమారి, రమణ, బాలు, సోములమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోన్‌లో డెత్, రిటైర్మెంట్, లాంగ్ సిక్కు పోస్టులు వారసులతో భర్తీ చేయాలని, పర్మినెంట్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి జోనల్ కార్యాలయం

మిగతా 2లో..

అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

మొదటి పేజీ తరువాయి..

డెత్, రిటైర్మెంట్ పోస్టులు ఆప్కాస్‌లో నియమించాలి

వద్ద ధర్నా చేశారు. అనంతరం జోనల్ కమిషనర్ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, కాళ్ళ తేలయ్యబాబు, నిమ్మకాయల అజయ్, పొట్నూరు గోవిందు, పోలరావు, నూకరాజు, సంతోష్, భారతి, అమ్మాజీ, ప్రసాదు, బొమ్మాల రాము తదితరులు పాల్గొన్నారు.

'కిరండూల్'కు తాత్కాలిక కోచ్

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కిరండూల్ – విశాఖపట్నం ప్యాసింజర్ రైళ్లకు తాత్కాలికంగా అదనపు కోచ్‌లను జోడిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 58501 విశాఖపట్నం – కిరండూల్ ప్యాసింజర్‌కు ఈ నెల 2, 4, 6, 8, 10, 12, 14, 16,18, 20, 22, 24, 26, 28 తేదీల్లో ఒక 3వ ఎసి ఎకానమీ కోచ్ అదనంగా ఉంటుందని, 58502 కిరండూల్ – విశాఖపట్నం ప్యాసింజర్‌కు తిరుగు ప్రయాణంలో ఈ నెల 3, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, తేదీల్లో ఒక 3వ ఎసి ఎకానమీ కోచ్ అదనంగా జోడిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు అనన్య సామాన్యం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సేవలు అనన్య సామాన్యమని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. జాలారిపేటలో ఎఎస్.రాజా మహిళా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులు చేపట్టే సేవా కార్యక్రమాలను ప్రిన్సిపల్ డాక్టర్ కాసు అధ్యక్షతన సోమవారం ప్రారంభయ్యాయి. ఈ సందర్భంగా జెవి.రత్నం మాట్లాడుతూ, ప్రకృతి ఆధారంగా పంటలు పండించడాన్ని వివరించారు. పర్యావరణ హితంగా జీవించలని సూచించారు. ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలని కోరారు. సైకాలజిస్ట్ వి.సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు పలు టిప్స్ తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి.సుశీల, సిహెచ్ స్వాతి నేతృత్వంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ అందించిన తెలుపు, నలుపు వంగ, టమాటా, బాపట్ల మిర్చి, దేశీయ బంతి నారు పంపిణీ చేశారు. ఎయిడ్స్ డే సందర్భంగా వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ హెచ్ఆర్ డిఐ కృష్ణ కుమారి పాల్గొన్నారు.

కూచిపూడి డ్యాన్స్‌కు ఆదరణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రపంచంలోని అనేక దేశాలలో కూచిపూడి డ్యాన్స్‌కు ఎంతో ఆదరణ ఉందని, ప్రపంచవ్యాప్తంగా పేరుందిన కూచిపూడి నర్తకి, పద్మభూషణ్ గ్రహీత రాధారెడ్డి తెలిపారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, తన వద్ద వర్చువల్ శిక్షణతో కూచిపూడి నేర్చుకున్న శిష్యులు ఫిలడెల్ఫియాలో తనతో కలిసి ఇచ్చిన ప్రదర్శన ప్రశంసలు అందుకుందని తెలిపారు. ఈ ప్రదర్శన తమ విద్యార్థుల కృషి, నిబద్ధత వల్ల భారతీయ ప్రాచీన సంస్కృతి, నృత్యరూపాలపై ఆసక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కుచిపూడి నేర్చుకోవాలనుకునే భావం కలిగిన వారికి శిక్షణ, మార్గదర్శకత్వం అందించడంపై దృష్టి సారించామన్నారు. ప్రస్తుతం అమెరికా, బహామాస్, కెనడా, యూరప్, యుఎఇ, భారతదేశం వంటి దేశాల్లో సుమారు 30 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు.

పిల్లలకు 'మార్నింగ్ న్యూట్రిషన్'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పాఠశాల చిన్నారులకు మధ్యాహ్నం భోజనం పథకానికి అనుబంధంగా వారంలో 3 రోజుల పాటు ఉదయం 'మార్నింగ్ న్యూట్రిషన్' అందించే చిన్న ప్రయత్నం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయాన్నే అల్పాహారం తీసుకోకుండా తరగతులకు వచ్చిన విద్యార్థులను చూసి కొంచెం బాధ కలిగిందని, వారి కోసం ప్రత్యేకంగా బలవర్ధక ఆహారం అందించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అక్షయపాత్ర ఫౌండేషన్‌ను సంప్రదించగా సానుకూలంగా స్పందించారని, వారి సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు ఉదయం పూట మార్నింగ్ న్యూట్రిషన్ అందించే కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ప్రారంభించారు. తొలి విడతలో 178 పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేస్తామని, రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లల చేత బలవర్ధక పదార్థాలనున్న బాక్సులను కలెక్టర్ ఓపెన్ చేయించి విద్యార్థులకు అందులోని పదార్థాలను అందజేశారు.

అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

వివిధ సమస్యలపై పిజిఆర్ఎస్‌కు 237 వినతులు

ధర్నా చేస్తున్నతోపుడు బండ్ల కార్మికులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఒకే సమస్యపై అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని, వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారి, సిబ్బంది తప్పని సరిగా ఫోన్ ద్వారా సంప్రదించాలని, తగిన విధంగా ఎండార్స్‌మెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్చార్జి డిఆర్ఒ సత్తిబాబు, విశాఖపట్టణం ఆర్‌డిఒ సుధాసాగర్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 237 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 89, జివిఎంసి 67, పోలీస్ శాఖవి 15 ఉండగా, మరొక 69 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. దీనిలో భాగంగా కలెక్టర్ గత వారం జరిగిన పిజిఆర్ఎస్‌పై సమీక్ష చేశారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుపడాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు నమోదైన రెండు, మూడు రోజుల్లో ఆన్ లైన్ లాగిన్ ఓపెన్లో పరిశీలించి తగిన చర్యలకు ఉక్రమించాలని సూచించారు.

ఎంవిపి సర్కిల్ తోపుడు బండ్లు సెంటర్స్‌ను హాకర్ జోన్స్‌గా ప్రకటించాలి

ఎంవిపి సర్కిల్, చిన్న వాల్తేర్ కొటక్ స్కూల్ తోపుడుబండ్లు సెంటర్లను హాకర్ జోన్లుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎంవిపి సర్కిల్, కొటక్ స్కూల్ చిన్న వాల్తేర్ తోపుడుబండ్లు కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం పిజిఆర్ఎస్‌లో జివిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి, తోపుడుబండ్ల సంఘం గౌరవాధ్యక్షులు పి.వెంకటరావు, నాయకులు దుంగ శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరాజు, డి.రవికుమార్, ప్రసాద్, ఎ.అప్పారావు, ఈశ్వర్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం

విశాఖ జిల్లాలో జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లించాలని, తక్షణమే అందుకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలు జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులకు మాత్రమే హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నారని, లేని వారికి కూడా చెల్లించేందుకు కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. చాలా కాలం నుంచి జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయలేదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కూడా కోరారు. ఆయా వినతులపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లా డిడి సదాశివరావుతో అక్కడికక్కడే చర్చించి జర్నలిస్టుల హెల్త్ ప్రీమియంకు సంబంధించిన వివరాలతో తనకు నివేదిక అందజేయని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు పి.నారాయణ కార్యదర్శి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో కన్వేయర్ బెల్ట్ తెగిన ఘటనపై విచారణ

స్టీల్‌ప్లాంట్‌లో కన్వేయర్ బెల్ట్ తెగిన ఘటనపై విచారణ జరిపించాలని ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, ఉప ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కన్వేయర్ బెల్ట్‌ను కార్మికులు కావాలని కోసారని చెప్పడం పచ్చి అబద్ధం అన్నారు.

బిసి, ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలి

విశాఖ జిల్లాలో బిసి, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాల వెంటనే విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.రాంబాబు, కె.అచ్యుతరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు.

జివిఎంసి పిజిఆర్ఎస్‌కు 111 వినతులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో నిర్వహించిన పిజిఆర్ఎస్ అన్ని విభాగాలకు కలిపి 111 వినతులు వచ్చాయని మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మేయర్ సోమవారం నిర్వహించారు. అనంతరం కమిషనరు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులతో మాట్లాడుతూ జివిఎంసి పిజిఆర్ఎస్‌లో అన్ని విభాగాలలో ప్రతివారం నమోదు చేసిన ఫిర్యాదులే తిరిగి నమోదు అవుతున్నాయని, అధికారులు స్వయంగా అర్జీదారులతో సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పట్టణ ప్రణాళికా విభాగంలో ఎక్కువగా ఫిర్యాదులు నమోదవుతున్నాయని, ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆ అధికారులను ఆదేశించారు. ప్రజలు పురమిత్ర యాప్ డౌన్ లోడ్ చేసుకొనేలా అవగాహన కల్పించాలని చెప్పారు. పురమిత్ర యాప్‌లో ప్రజలు సమస్యలు నమోదు చేసుకోవడం ద్వారా పరిష్కారమవుతాయని సచివాలయ కార్యదర్శుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎంవిపి కాలనీ : నెల్లూరులో డివైఎఫ్ఐ యువనాయకుడు పెంచలయ్యను హత్య చేసిన వారిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎయు అవుట్ గేటు వద్ద ఎయు ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యాన సోమవారం నిరసన తెలుపుతూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.వెంకటరమణ మాట్లాడుతూ, పెంచలయ్య తన ప్రాంతంలో గంజాయి విక్రయించే ముఠాను అడ్డుకోవడానికి పోరాటం చేశారని, దీనిపై కక్ష పెంచుకున్న ముఠా సభ్యులు ఆయన్ను దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, పి.ప్రగతి, సునీల్, మహేష్, దేవా, పావని, భాగ్యలక్ష్మి, మేరీ, కాశీం, సతీష్, గౌతమ్, కారుణ్య తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : గంజాయి, మత్తు మందులకు వ్యతిరేకంగా నెల్లూరులో ప్రజలను తన కళారూపాల ద్వారా చైతన్య పరుస్తూ గంజాయి ముఠాను ఎదుర్కోవడానికి కృషి చేస్తున్న కె.పెంచలయ్యను అతికిరాతకంగా హత్య చేసిన, హంతకులకు అండగా నిలుస్తున్న వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎన్.మాధవి, వై.సత్యవతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెంచలయ్య మృతి కళారంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు.

ఎయు అవుట్ గేటు వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వికలాంగుల హక్కుల చట్టం తెలుగు ప్రతి ఆవిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, సౌకర్యార్థం తెలుగులో రూపొందించిన వికలాంగుల హక్కుల చట్టం-2016, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమావళి - 2023 ప్రతులను సోమవారం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో వారి హక్కులను కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనంతరం సంబంధిత ప్రతులను జిల్లా అధికారులకు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరీనాలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. వికలాంగుల హక్కుల చట్టం తెలుగు ప్రతుల ఆవిష్కరణలో ఆ శాఖ ఎడి కె.కవిత, ఇన్చార్జి డిఆర్ఒ సత్తిబాబు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No. 55 / 2025

వాది: పైల శ్రీలక్ష్మి
ప్రతివాదులు: 1.గొలుగూరి విజయలక్ష్మి, భర్త లేటు వెంకటరామరెడ్డి, గృహిణి, కొత్తవీధి, మాకవరపాలెం గ్రామం మరియు మండలం, అనకాపల్లి జిల్లా.
2.గొలుగూరి మాధురి, భర్త లేటు వెంకటరామరెడ్డి, రాజరావుపేట, మాకవరపాలెం గ్రామం & మండలం
3.గొలుగూరి శ్రీలక్ష్మి ప్రసన్న, D/o. లేటు వెంకటరామరెడ్డి, కొత్తవీధి, మాకవరపాలెం గ్రామం & మండలం, అనకాపల్లి జిల్లా.

దావా సమన్లు

యిందలి వాదికి ప్రతివాదులు అయిన మీ వల్ల రావలసిన ప్రాంసరీనోటు బాకీ రాబట్టుకొనే నిమిత్తం, మీపయి దావావేసి, దావాలో ప్రతివాదులు అయిన మీ ముగ్గురుకు దావా సమనులు కోర్టు వారు ఆర్డరు చేసి యున్నారు. ప్రతివాద్లు అయిన మీకు దావా సమను అందుకొనక తప్పించుకున్నందున, సబ్సిట్యూట్ సర్వీసు ద్వారా దావాసమనులు కోర్టు వారు ఆర్డరు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **తే: 18-12-2025దికి** వాయిదా వేసియున్నారు. కావున ఆదినమున మీరు స్వయంగా గాని, ప్లీడరు, వకీలు ద్వారా గాని, **ఉదయం 10-30 గంటలకు** సదరు కోర్టులో మీరు హాజరుకావలెను. అట్లు హాజరుకాని యెడల శ్రీకోర్టు వారు చట్ట ప్రకారం మీ పరోక్షముగా తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

T.గంగరాజు
అడ్వకేట్, నర్సీపట్నం
8328694966

నర్సీపట్నం
తే :01-12-2025

భారత ప్రజారోగ్య దంత వైద్య సంఘం అధ్యక్షునిగా డాక్టర్ వంశీకృష్ణారెడ్డి

వంశీకృష్ణారెడ్డిని అభినందిస్తున్న చంద్రశేఖరరెడ్డి

ప్రజాశక్తి -తగరపువలస: మంగళూరులోని మణిపాల్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో టిఎంఎ పాయ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో నిర్వహించిన కార్యవర్గ ఎన్నికల్లో స్థానిక అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రజారోగ్య దంత వైద్య విభాగం అధిపతి డాక్టర్ .వంశీకృష్ణ రెడ్డి భారత జాతీయ ప్రజారోగ్య దంత వైద్య సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. గత ఏడాది థాయిలాండ్‌లో జరిగిన సదస్సులో సంఘం జాతీయ అధ్యకునిగా డాక్టర్ వంశీకృష్ణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను కళాశాల కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, కాలేజ్ సిబ్బంది యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాది జాతీయ సదస్సును అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు..

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి : నందిగామ, కృష్ణాజిల్లా.
ఐ.ఎ. నెం.174/2024 ఇన్ ఓ.యస్.నెం.244/2024
బిట్వీన్ :
గుదే లెనిన్ ....వాది
అండ్
కొట్టువడ పద్మజ వగైరాలు ... ప్రతివాదులు
ప్రతివాదులు అడ్రస్ :
1) కొట్టువడ పద్మజ, భర్త :శ్రీనివాసరావు, 53 సం॥లు,
2) కొట్టువడ అక్షర్, తండ్రి :శ్రీనివాసరావు, 25 సం॥లు
3) కొట్టువడ అక్షిత్, తండ్రి:శ్రీనివాసరావు, 24 సం॥లు,
నివాసం : ప్లాట్ నెం.402, గణేష్ ఎన్‌క్లేవ్, నియర్ ఎరుకమాంబ గుడి, విశాఖపట్నం జిల్లా.
పై నెంబరు దావాలో ప్రతివాదులు అయినటువంటి మీకు కోర్టు నుండి అనేకసార్లు నోటీసులు పంపినను అమలు జరగనందున శ్రీ కోర్టువారు మీకు కోర్టుకు హాజరు అగుటకు ది. 10-12-2025 ఉదయం 11 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు సదరు వాయిదా తేదీన హాజరు అవ్వగలరు. లేనియెడల సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించ బడుతుంది. ఇది కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఇవ్వటం జరిగినది.
వాయిదాతేది : 10-12-2025
ఇట్లు
బొమ్మిశెట్టి ఫణికుమార్,
వేల్పుల ప్రభాకరరావు,
ఫోన్ : 9177996861, 9666708158
నందిగామ,
ది.1-12-2025

మహారాజశ్రీ విజయనగరం మహిళా జడ్జి మరియు 5వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. 4/2023
Between:
Bhavana Goruvu Venkata Satya Vara Prasad .....Plaintiff
And:
Velturi Rajeswari and others .....Defendants
Notice to
D-27) Pallantla Srinivasa Rao S/o Late Bangarayya and Ramamamma, Thatituru Village, Thagarapuvalasa Mandal, Visakhapatnam District.
D-28) Pallantla Ramesh S/o Late Bangarayya and Ramamamma, Thatituru Village, Thagarapuvalasa Mandal, Visakhapatnam District.
పై నెంబరు దావాలో మీకు అనేక సార్లు నోటీసులు పంపినా మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తం పై దావా తే 23-12-2025దీకి వాయిదా వేసిరి. పై దావాలో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 23-12-2025దీ ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
ఇట్లు
T. Bheemaseena Rao
J. Vamsi Krishna Mohan
Advocate for plaintiff
Vizianagaram
Cell: 9441053628

జగనన్న కాలనీల్లో సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం

- ఆనందపురం మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల నిలదీత

మాట్లాడుతున్న ఎంపిపి శారద ప్రియాంక

ప్రజాశక్తి -ఆనందపురం : జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వహయాంలో లబ్ధిదారులకు ఇళ్లపట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ ఆయా కాలనీల్లో నేటికీ కనీస మౌలిక వసతులు కల్పించలేదని పలువురు సభ్యులు మండల సభలో నిలదీశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి మజ్జి శారదా ప్రియాంక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సభ్యులు, పలువురు సర్పంచ్‌లు తమ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను హౌసింగ్, విద్యుత్, వ్యవసాయం, జలజీవన్ మిషన్, ఎన్‌ఆర్‌ఇజిఎస్, విద్యుత్ తదితర శాఖ అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీల్లో పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు కార్యాచరణ చేయడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సరిహద్దు రాళ్ళు పూర్తిస్థాయిలో ఏర్పాటులేదని వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు కోరారు. శుభశ్రీ కల్యాణ మండపం నుండి రామాలయం వరకు వర్షాధార గెడ్డలను నిర్లక్ష్యం చేయడంతో ఆక్రమణలకు గురౌతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు.. బంటుపల్లి గ్రామపంచాయతీలో నూతన పాఠశాలకు స్థలం ఉన్నందున భవనం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి, డిప్యూటీ తహశీల్దార్ చేతన్ కుమార్, బిఆర్‌బి నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ గంట్రెడ్డి సోంబాబు, పాండ్రంకి అప్పలరాజు, రౌతు నాగరాజు, సర్పంచులు కలిమి గంగరాజు, కోన పైడిరాజు పాల్గొన్నారు.

వైసిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

మాట్లాడుతున్న ప్రసాదుల శ్రీనివాస్

ప్రజాశక్తి -గాజువాక. కూటమి ప్రభుత్వంపై వైసిపి చేస్తున్న విష ప్రచారాలను తిప్పికొట్టాలని టిడిపి గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాజువాక పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ, 18 నెలల కూటమి పాలనలో రాష్ట్ర ప్రజల విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేశామన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మరో రెండురోజుల్లో వార్డులో అనుబంధ కమిటీల నియామకం చేపట్టాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాలన్నారు. అదే సమయంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ప్రజాభిప్రాయానికి ఎమ్మెల్యే పల్లా కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో. వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, గోమాడ వాసు, చట్టి గోపి, కర్రి దశేంద్ర, కొల్లి నాగేశ్వరరావు, బిసి సెల్ అధ్యక్షులు తమిరి శివప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జి బలగ బాలునాయుడు. పాల్గొన్నారు .

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పింఛన్లను పంపిణీ చేస్తున్న సీతంరాజు

ప్రజాశక్తి- సీతమ్మధార. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లను సాయాన్ని పెంచి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని విశాఖ దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టు ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ తెలిపారు. సోమవారం దక్షిణ నియోజకవర్గం 29వ వార్డులో కార్పొరేటర్ పూరుకుటి నారాయణ, వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు కండిపల్లి సతీష్ తదితరులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేశారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డులోని లబ్ధిదారులకు సోమవారం ఉదయం ఆరు గంటలకే వారి ఇళ్లకు వెళిల స్థానిక వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత, వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వార్డు ప్రధానకార్యదర్శి తురకపూడి బాలస్వామి, పాత్రకండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, కరణం సంజీవరావు, మంగరాజు గణపతి, ఓశెట్టి గురుమూర్తి, చింతలపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు గోపాలపట్నంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు పంపిణీ చేశారు. కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, కూటమి నేతలు దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, మూర్తి పట్నాయక్, కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్ , పొన్నాడ వెంకట రమణ పాల్గొన్నారు.

పరవాడ : మండలం కన్నూరు గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను సోమవారం కలెక్టర్ విజయకృష్ణన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగుడు ముత్తా శ్రావణ్ జోషిత్‌కు రూ.6,000 పెన్షన్ మంజూరు చేయగా, భర్త మరణించిన ఎద్దు వరహాలమ్మకు వితంతు పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, మండలాధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని సూరెడ్డిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్, నాయకులు జూరెడ్డి రాము, డోకలి నరసింహమూర్తి, కన్నూరు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆరిలోవలో పింఛన్లు అందజేస్తున్న కార్పొరేటర్ కెళ్ళ సునీత

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-ఆనందపురం: ఆనందపురం పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ అర్జీ బాబూరావు (41) మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాలివి. తగరపువలస-కొత్తపేట అలంక వారి వీధికి చెందిన అర్జి బాబూరావు, 14ఏళ్లుగా మణికంఠ స్వీట్స్, బేకరీలో కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి విధులకు వెళ్లిన బాబూరావు, ఎయిర్‌పోర్టు నుంచి బేకరీ యజమానిని తెచ్చేందుకు రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో హ్యుందాయ్ క్రెటా కారులో ఆనందపురం, శొంఠ్యాం సర్వీస్ రోడ్డులో వెళుతుండగా, అకస్మాత్తుగా కళ్లు తిరగడంతో వాహన నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కనున్న బండిని ఢీకొట్టారు. దాదాపు అరగంట పాటు అపస్మారక స్థితిలో కారులోనే ఉన్న ఆయనను స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, కుటుంబసభ్యులు పినాకిల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం తెల్లవారుజామున 3 గంటలకుమృతిచెందాడు. మృతుని భార్య దుర్గ ఫిర్యాదు మేరకు సిఐ వాసునాయుడు కేసు నమోదు చేసి, దర్యాప్తును హెడ్ కానిస్టేబుల్ బి.కృష్ణకు అప్పగించారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రాజాంలో జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం గ్రామంలో పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. ముందస్తు సమాచారం మేరకు బుచ్చయ్యపేట ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో వారి వద్ద నుండి రూ.3,660 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

'వన్ హెల్త్' భావనతో ఆరోగ్యకర సమాజం

- సిసిఎంబి డైరక్టర్ డాక్టర్ వినయ్‌కుమార్


సిసిఎంబి డైరెక్టర్‌ను సత్కరిస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి-మధురవాడ : ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 'వన్ హెల్త్' భావన ప్రాధాన్యత అంశంగా ఉందని కేంద్ర పరిశోధన సంస్థ సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజీ(సిసిఎంబి) డైరెక్టర్ డాక్టర్ ఎన్.వినయ్‌కుమార్ అన్నారు. సోమవారం గీతం డీమ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో సర్ జగదీష్ చంద్రబోస్ 167వ జయంతిలో మాట్లాడుతూ, మనుషులు, జంతువులు, పర్యావరణ ఆరోగ్యం ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటుందని, ఇందులో ఎవరి ఆరోగ్యం బాగోలేక పోయినా మిగిలిన వాటిపై దాని ప్రభావం ంటుందన్నారు. వ్యాధులను వ్యాప్తి చేసే వాటిలో జంతువులు, కలుషిత నీటి వనరులు, వాయు కాలుష్యం ఉంటాయన్నారు. వన్‌హెల్త్ భావనలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా క్షయవ్యాధిపై జరుగుతున్న పరిశోధనలను వివరిస్తూ పేదరికం, పోషకాహర లోపాలు, నైపుణ్యం గల సిబ్బంది లేక పోవడం కారణాలుగా టిబి వ్యాధి పూర్తిగా నిర్మూలించ లేకపోతున్నామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సర్ జగదీష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, సైన్స్ కళాశాల అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాతల్లో తుపాన్ గుబులు

- పొలాల్లోనే ఆరబెట్టిన కోసిన వరిచేను
- ధాన్యపురాశులు తడిసి పోకుండా అగచాట్లు
- కలవరపెడుతున్న వర్షం, చిరు గాలులు

ధాన్యపు రాశులపై టార్పాలిన్ కప్పుతున్న రైతు కుటుంబీకులు

ప్రజాశక్తి -పద్మనాభం : దిత్వా తుపాన్ ప్రభావంతో మబ్బులు పట్టిన వాతావరణం, చిరుజల్లులు కురుస్తుండడంతో అన్నదాతల్లో గుబులు పట్టుకుంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని పలు గ్రామాల్లో అనేక పొలాల్లో వరిపంటను కోసి, కల్లాలు, పొలాల్లోనే ధాన్యం ఆరబెట్టారు. ప్రస్తుతం

కోసిన వరి పనలపై కప్పి ఉంచిన పరదాలు

టార్పాలిన్‌లపై చేరిన వర్షపు నీరు

కురుస్తున్న వర్షపు జల్లులకు అవి తడిసిపోకుండా కుప్పలు వేసి టార్పాలిన్లు కప్పినప్పటికీ, వాటిపై నీరు నిలవడంతోపాటు ధాన్యపు రాశుల కిందకు నీరు చొరవడడంతో ఆందోళన చెందుతున్నారు. మరోవైపు రెండు మూడురోజులుగా కాస్తంత తడి ఉన్న ధాన్యాన్ని అలాగే కుప్పలు వేసి, టార్పాలిన్లు కప్పిఉంచడంతో రంగుమారి వాటి నాణ్యత చెడుతుందేమోనని రైతన్నలు కలత చెందుతున్నారు. దీనికితోడు అనేక పొలాల్లో వరిపైర్లు ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉన్నాయి. కొన్నిచోట్ల పొలాల్లోనే కోసిన వరిచేను ఉండడంతో దాన్ని గాలిదిబ్బలు వేసుకుని ఉంచారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కోసిన చేనుతోపాటు కోతకు సిద్ధంగా ఉన్న పైర్లు తడవడంతో ఏమాత్రం బలమైన గాలులు వీచినా నేలకొరిగి నష్టం తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించిన పండించిన వరిచేను, తీరా పంట చేతికి వస్తుందన్న దశలో దిత్వా ప్రభావంతో వాతావరణంలో మార్పులు, వర్షం కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

జాతీయ ఖోఖో పోటీలకు శృతిక

రాష్ట్రస్థాయి పోటీల్లో సిర్లపాలెం విద్యార్థిని సత్తా

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన శృతిక

ప్రజాశక్తి- ఆనందపురం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లిలో నిర్వహించిన జూనియర్ ఖోఖో పోటీలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించింది.ఈ పోటీల్లో పాల్గొనే విశాఖపట్నం జిల్లా జట్టులో 12 మంది ఆటగాళ్లలో ఆనందపురం మండలం సిర్లపాలెం పాఠశాలకు చెందిన రేగాని శృతిక, సారిక పవిత్ర, యర్ర హరణి, సిర్ల చైత్రవర్షిణి నలుగురు విద్యార్థినులు చోటు దక్కించుకున్నారు. జట్టు విజయంలో ఈ నలుగురు కీలక పాత్ర పోషించారు.అయితే అత్యుత్తమంగా రాణించిన రేగాని శృతికను ఈనెల 16 నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో జరగబోయే 69వ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున ఎంపిక చేసినట్లు పిడి బుత్తల సత్యం తెలిపారు. జాతీయ జట్టులో చోటు దక్కించుకుని సిర్లపాలెం పాఠశాలకు, గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన శృతికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ చైర్మన్ కోరాడ గౌరి, సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, ఎంపిటిసి బోని అప్పలనాయుడు, మాజీ చైర్మన్ బూర్ల వెంకటరమణ అభినందించారు.

వాలీబాల్ పోటీల్లో ఎన్ఆర్ఐ విద్యార్థుల ప్రతిభ

వాలీబాల్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన ఎన్ఆర్ఐ జట్టు

ప్రజాశక్తి -తగరపువలస : డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి జిఎస్ఎల్ వైద్య కళాశాలలో మూడురోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 27వ అంతర వైద్య కళాశాల పురుషుల వాలీబాల్ పోటీల్లో సంగివలస ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు సత్తాచాటారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రన్నరప్‌గా నిలిచి ద్వితీయ స్థానం సాధించారు విద్యార్థుల ప్రతిభ పట్ల కళాశాల సిఇఒ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. భాగ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. నరేష్, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి. శివప్రసాద్. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పిళివ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ గున్నాజీ హర్షం వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు

క్రికెట్, త్రోబాల్ జట్ల ఎంపిక

క్రికెట్ జట్టుకు ఎంపికైన ఉపాధ్యాయులు వీరే

ప్రజాశక- భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు క్రికెట్ మినీ స్టేడియంలో సోమవారం మండల స్థాయి పురుష ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు, మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ జట్టు ఎంపిక జరిగింది. ఎంఇఒ ఎం శివరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభచూపిన 18 మంది తో తుది జాబితా సిద్ధం చేసి ఈ నెల 13, 14 తేదీల్లో జోనల్ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు లక్ష్మీ పురం, చిట్టివలస జెడ్‌పి హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటరెడ్డి, వి.అచ్యుతరావు, సిహెచ్ కైలాష్‌రెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత సోలార్ కనెక్షన్లు

- ఎపిఇపిడిసిఎల్‌తో సద్భవ్ ఫ్యూచర్ టెక్ అవగాహనా ఒప్పందం

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఎస్‌సి, ఎస్‌టిల గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఎపిఇపిడిసిఎల్ సంస్థ సద్భవ్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్‌తో సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) టివి. సూర్యప్రకాశ్ సమక్షంలో సిజిఎం ఎల్. దైవప్రసాద్, సద్భవ్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ డైరెక్టర్ భూపేంద్ర సింగ్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం కింద నర్సీపట్నం, పాలకొండ, పెద్దాపురం, రామచంద్రపురం, టెక్కలి, విజయనగరం రూరల్, తాడేపల్లిగూడెం డివిజన్లలోని 44,998 ఎస్‌సి, ఎస్‌టి సర్వీసులకు 90 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను వచ్చే 6 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఎపిఇపిడిసిఎల్ పరిధిలోని 2 లక్షల ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారుల గృహాలపై ఉచితంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయ్యింది. ఈ పథకం కింద ప్రతి గృహ వినియోగదారుని ఇంటిమీద 200 చదరపు అడుగుల ప్రాంతంలో, 2 కిలోవాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.

పంచ గ్రామాల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి- వేపగుంట : పంచ గ్రామాల సమస్య పరిష్కరించాలని సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు విబిఎన్ ప్రతాప్ మాట్లాడుతూ పాతికేళ్లుగా జరిలంగా ఉన్న ఈ సమస్యను వందరోజుల్లో పరిష్కరిస్తామని చంద్రబాబు హామీనిచ్చినా నేటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి పాలనలోనూ అదే తతంగం నడిచిందని అసహన వ్యక్తం చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా సమస్యను పరిష్కరించకుండా, కోర్టులో కేసు ఉందంటూ కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. గూగుల్ డేటా కంపెనీలు వంటి సంస్థలకు వందలాది ఎకరాలను కేటాయిస్తూ, పంచ గ్రామాల ప్రజలు సమస్యలు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు చేపట్టా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి టివి. కృష్ణంరాజు, గోపాలకృష్ణ, బి.రమణి, సిహెచ్ కోటేశ్వరరావు సత్యనారాయణ కాలనీ సంఘ నాయకులు పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్యే గంటా జన్మదిన వేడుకలు

రోగికి పండ్లు ఇస్తున్న గంటా రవితేజ, నరేంద్రకుమార్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా మూడో వార్డు టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొలగాని నరేంద్రకుమార్, కనకల అప్పలనాయుడు, కోశాధికారి కె కామేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గంటా కుమారుడు రవి తేజ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టె, పండ్లు, పాలు పంపిణీ చేశారు.పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు.ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం ఫణికుమార్, వైద్యులు, ఆరోగ్యసిబ్బంది, టిడిపి నాయకులు వి.పోతురాజు, కాసరపు ఎల్లాజీ, ఎ గుర్నాధ రావు, గండిబోయిన పోలి రాజు, ఎన్.కృష్ణ పాల్గొన్నారు . నగరంలోని ఎంవిపి కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును అతని నివాసంలో జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు

మధురవాడ : స్థానిక ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఆరో వార్డు టిడిపి అధ్యక్షుడు గరే గురునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎండాడ న్యాయ కళాశాల సమీపంలోని అంధుల పాఠశాల విద్యార్థులకు ఆహారాన్ని, స్వీట్స్, పండ్లను పంపిణీ చేశారు. విద్యార్థులంతా గంటాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో సెక్రటరీ లొడగల జానకిరామ్, రెడ్డి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు పి.బబ్బేలు, కొప్పాక రామకృష్ణ, కొల్లి బాబ్జి, పోతిన నాయుడు, కొరగంజి సూరిబాబు, దాసు నక్క రమణ పాల్గొన్నారు.

ఆనందపురం: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి సీనియర్ నేత కాకర వెంకటరమణ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శారదమ్మ దంపతులను అభినందించారు. వెల్లంకి గ్రామ పంచాయతీ మహిళలతో కలిసి కోలాటం నిర్వహించగా, వారికి గంటా దంపతుల చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఆనందపురంలో భారీ ఎయిర్ బెలూన్, హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. వెల్లంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాడి ముత్యాల రెడ్డి, తోనంగి రమణ పాల్గొన్నారు.

ఆనందపురం:ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుజన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, వికలాంగ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, అట్లలను దుర్గాదేవి ఆలయ చైర్మన్, పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కొట్యాడ లక్ష్మణమూర్తి, యూత్ ప్రెసిడెంట్ లంక నర్సింగరావు ఆధ్వర్యంలో అందజేశారు. హెచ్‌ఎం సునీత, కొట్యాడ సత్యమూర్తి,

గంటాకు శుభాకాంక్షలు చెబుతున్న మధురవాడ నేతలు

చందక సూరిబాబు, ఉపాధ్యాయులు శంకరరావు, భాస్కర్, మహేష్, ముత్యాలనాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

తగరపువలస: స్థానిక చిట్టి వలస జంక్షన్‌లో గంటా శ్రీనివాసరావు జన్మదిన కేకును గంటా రవితేజ పాల్గొని కట్‌చేశారు. గారె సదానంద, గారె చంద్ర మౌళి, కొప్పుల కృష్ణారావు, ఎం. దేవుళ్ళు. నరవ రామారావు ఆధ్వర్యంలో స్వీట్ పంపిణీ చేశారు.

నక్కపల్లి: నక్కపల్లిలో మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఆయన అభిమాని మీగడ సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. గంటాను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ, పాము గణేష్, శ్రీను, రమేష్, తాతారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలి

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు

కశింకోటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు, కార్మికులు

ప్రజాశక్తి-కశింకోట : సిఐటియు అఖిలభారత 18 మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో కసింకోట మండలం సోమవరం గ్రామంలో కార్మికులతో సోమవారం సమావేశం జరిగింది. సిఐటియు అఖిలభారత మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం శంకర్రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, నేటికి 15 నెలలు గడుస్తున్న బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయలేదని తెలిపారు. దీంతో ప్రమాదాల్లో మరణించిన, గాయపడి వారికి ఆర్థిక సాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మజ్జి నాగశేషు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు నాగరాజు, అప్పారావు, రామకృష్ణ, పాల్గొన్నారు.

సబ్బవరం : డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మండలంలోని వంగలిలో గోడపత్రిక ఆవిష్కరించారు. సిఐటియు ఏర్పడిన 55 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి విశాఖపట్నంలో మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. మహాసభకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎర్ర సోంబాబు, రాము నాయుడు, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

రాంబిల్లి : సిఐటియు అఖిలభారత మహాసభల గోడ పత్రికను సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దేవుడు నాయుడు మాట్లాడుతూ మహాసభ చివరి రోజు విశాఖ బీచ్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు చందక రామకృష్ణ, ఎన్.నారాయణ రావు, సంఘం నాయకులు ఎస్ రాంబాబు, కొబ్బరి ఒలుపు కార్మికుల సంఘం నాయకులు ముసలయ్య, సింహాచలం, ఆదిబాబు కార్మికులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : విశాఖలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలకు కార్మికులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము పిలుపునిచ్చారు మండలంలోని తిమ్మరాజుపేట దోసూరు గ్రామాలలో సోమవారం భవన నిర్మాణ కార్మికులతో ఆయన సమావేశం అయ్యారు. కార్యక్రమంలో రాజన్న అప్పలనాయుడు, రొంగలి చిట్టిబాబు, పైడిరాజు, నాగేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు బి.జగన్, ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు "శ్రామిక ఉత్సవ్" పేరుతో సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గణేష్, నాయకులు రాము, సత్తిబాబు, యల్లయ్య రెడ్డి, గురుమూర్తి పాల్గొన్నారు.

విశాఖలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు

రాజాన శేషుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఎంపిపిగా రాజాన బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-యలమంచిలి, యలమంచిలి టౌన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు వైస్ ఎంపిపి రాజాన సూర్య చంద్ర శేషగిరిరావు 10వ మండలాధ్యక్షునిగా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఒ కొండలరావు, ఎస్ఒ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌తో పాటు మండలంలోని సీనియర్ కూటమి నాయకులంతా హాజరై పదవీ బాధ్యతలు కోలాహలంగా నిర్వహించారు. గాంధీనగర్ ఎంపిడిఒ కార్యాలయం కిక్కిరిసిన కూటమి కార్యకర్తలతో నిండిపోయింది. ముఖ్యనాయకులు అన్నం బాబ్జీ, కర్రి రూప్నీ, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, చిరంజీవి, మండలానికి చెందిన వివిధ కార్యాలయాలకు చెందిన అధికార్లు హాజరై పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నగిరెడ్డి అమ్మాజీ, బర్రె శివలక్ష్మి, శింహాచాలశెట్టి ఉమా, నాయకులు ఊటకూటి రమేష్, కోటారు శ్రీను మాస్టర్, లవుడు లోవరాజు పాల్గొన్నారు.

డైట్‌లో కోడ్విటా నూతన ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ కళాశాలలో అత్యాధునిక సాంకేతిక మౌలిక వసతులతో కూడిన "కోడ్విటా ల్యాబ్"ను సోమవారం సంస్థ ఛైర్మన్ దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఆధునిక కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఇంజనీరింగ్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ వంటి రంగాల్లో విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు సరిసమానమైన నైపుణ్యాలు పొందేలా ఈ ల్యాబ్ సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ ల్యాబ్లో 73 హెచ్‌పి ప్రో టవర్ 280 జి 9 సిస్టమ్స్, ఇంటెల్ కోర్ ఐ5-14500 (14 కోట్లు) ప్రాసెసర్లు, 16 జీబీ డీడీఆర్ 5 రామ్, 512జీబీ ఎన్వీఎమ్ఈ ఎస్ఎస్డీ, 21.45" ఫుల్ హెచ్డీ మానిటర్లు, విండోస్ 11 ఓఎస్ అమర్చబడ్డాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు, సి.ఎస్.ఇ విభాగాధిపతి కె. సుజాత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో పదేళ్ల జైలు

ప్రజాశక్తి-చోడవరం : గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురు నిందితులకు చోడవరం తొమ్మిదవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హరి నారాయణ ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా, చెల్లించిన పక్షంలో మరొక ఏడాది అదనపు శిక్ష అనుభవించాలని సోమవారం తీర్పునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, తొర్రూరు మండలం, చిన్న వంగర గ్రామానికి చెందిన ధరావత్, రొలుగుంట మండలం కె.నాయుడుపాలెం గ్రామానికి చెందిన మడ్డు నరసింహారాజు, చీడికాడ మండలం, అడివి అగ్రహారం గ్రామానికి చెందిన దాలి బోయిన ఫల్గుణ, ద్వారకానగర్‌కు చెందిన బండారు సంతోష్‌కు ఈ శిక్ష విధించారు.

సోదర సేవా సమితి వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలోని కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి సోదర సేవా సమితి పదవ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. సంస్థ అధ్యక్షులు పెతకంశెట్టి జగన్మోహన్రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీ నారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీశెట్టి వరహా సత్యవతి, ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్, గవర కార్పొరేషన్ అధ్యక్షులు మల్ల సురేంద్ర, కేంద్ర గౌరీ సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, పట్టణ వైసిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ హాజరయ్యారు. సంస్థ సావనీరును మేయర్ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొణతాల రఘునాథ్ రజిని దంపతుల షష్టిపూర్తి సందర్భంగా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కొణతాల పూర్ణచంద్రరావు, రాజేంద్ర, కోరిబిల్లి రమేష్, చందు మళ్ళ సూరిబాబు పాల్గొన్నారు.

వరి కోతపై వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : దిత్వా తుఫాను నేపథ్యంలో వరి కోతలపై వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆశా దేవి అన్నారు. తుఫాన్ ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో 7.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. వరిపంట తడిసిన నేపథ్యంలో, తడిసిన పనలను నూర్పి రెండు నుంచి మూడు రోజులు ఎండబెట్టాలని సూచించారు. ప్రతి క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పును ఇరవై కిలోల పొడి ఊకలో కలిపితే మంచిదని తెలిపారు. మొలక రాకుండా ఉండేందుకు ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కోతను ఒకటి రెండు రోజుల పాటు వాయిదా వేసి, పరిస్థితులు అనుకూలించిన తర్వాత మాత్రమే కోతలు ప్రారంభించాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి కోరారు.

సబ్బవరం : మండలంలోని రైతులు తుఫాన్ కారణంగా వరిపంట కోతలపై అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మండలంలోని 200 హెక్టర్లు వరిపంట కోతలు జరిగాయన్నారు.

టెన్త్, ఇంటర్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

కలెక్టర్ విజయకృష్ణన్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : రానున్న టెన్త్ ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. కొత్తూరు ఎఎంఎఎ హైస్కూల్లో సోమవారం జిల్లా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 5న నిర్వహించే మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలను పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ వినోద్ బాబు, ఎలమంచిలి డివైఈఓ పొన్నాడ అప్పారావు, ఏపీ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కోఆర్డినేటర్ మేరీ గ్రేస్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి మంగ వేణి తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 276 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్దిత సమయంలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డీఆర్వో వై.సత్యనారాయణ రావు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 276 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్, జిల్లా సర్వే, భూ రికార్డుల భద్రత సహాయ సంచాలకులు గోపాల రాజా, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా, గృహనిర్మాణం పథక సంచాలకులు, శచిదేవి, కె సరోజినీ, శ్రీనివాస్,

ఎస్పీ కార్యాలయంలో..

ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో 70 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించాక చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావుతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరవాడలో..

పరవాడ : పరవాడ ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించారు. మొత్తం 9 ఫిర్యాదులు స్వీకరించగా, అందులో 8 భూసంబంధిత అంశాలు ఉన్నాయి. సర్వే, రిజిస్ట్రేషన్, పాస్‌బుక్స్ జారీ, భూమి వివాదాలకు సంబంధించిన పిటిషన్లు ఉన్నాయి. కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీరాజ్, ఆదాయ, విద్య, ఆరోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని మామిడి పాలెం గ్రామానికి చెందిన పూడి పెంటరావుకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును మండల జనసేన పార్టీ నాయకులు చదరం నాగేశ్వరరావు, గంగుపాం జగదీష్, చింతనిప్పులఅగ్రహారం కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ బంటురవి, మామిడిపాలెం సరంచ్ పూడి పరదేశి నాయుడు, శంకరం జనసేన నాయకులు బొండా నారాయణ, దిబ్బపాలెం కరణం రాము చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి కూటమి నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కూటమి నాయకులు

టిడిపి నేత సాయికృష్ణను సత్కరిస్తున్న సంఘం రైతులు

రైతుల కమతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక "ముసలి తల్లి" సంఘం రైతు కమతాలలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ఆదివారం రాత్రి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం సంఘ రైతులు సాయి కృష్ణను శాలువులతో ఘనంగా సత్కరించి, ముసలి తల్లి అమ్మవారు చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్, పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నూకి నరసింహారావు, పెంటకోట ప్రకాష్, దాడి శివ, వేగి నాగేష్, ఆడారి సత్యనారాయణ, సూరిశెట్టి అప్పలనాయుడు, దాడి భీమ నాయుడు, సూరిశెట్టి దుర్గి నాయుడు, పెన్నాడ నరసింహారావు తదితర రైతులు పాల్గొన్నారు.

ఎజిపిగా వెంకటరెడ్డి నాయుడు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రముఖ న్యాయవాది మల్ల వెంకటరెడ్డి నాయుడు అనకాపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ కోర్టుకు) అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎజిపి)గా నియమితులయ్యారు. ఇటీవల గవర్నమెంట్ ప్లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు నాయుడు 30 సంవత్సరాలుగా సివిల్, క్రిమినల్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈయన గతంలో అప్పటి పురపాలక సంఘం స్టాండింగ్ కౌన్సిల్‌గా రెండు పర్యాయాలు సేవలు అందించారు. ఈయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించాలి

ప్రజాశక్తి-కశింకోట : విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించాలని దాడి వీరునాయుడు కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్ అన్నారు. మండలంలోని తీడ, చరకం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో దాడి వీరునాయుడు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో వారం రోజుల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంలో భాగంగా కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ ఆదేశాల ప్రకారం వారం రోజులపాటు గ్రామాలలో విద్యార్థులు పర్యటించి వివిధ సేవా కార్యక్రమాలను చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉషా కిరణ్, గ్రామ నాయకులు చిటిమిరెడ్డి ఈశ్వరరావు, దేముడు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఈ నాగేశ్వరరావు, బీ విజయలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో చిరుజల్లులు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : తుపాను నేపథ్యంలో ఆదివారం రాత్రి నుండి నుండి చిరుజల్లులు కురుస్తూ వాతావరణం చల్లగా ఉంది. మండలంలో గల పలు గ్రామాల్లో వరి పంటను రైతులు కోసి పంట పొలాల్లో నే విడిచిపెట్టారు. కురుస్తున్న చిరుజల్లులకు వరి పంట తడిసిపోయింది. దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి రాజాం తదితర గ్రామాల్లో రైతుల కోసం పంట పొలాల్లో ఉంది. కొంతమంది రైతులు ఉదయం నుండి తడిసిన పంటను నూర్పిడి యంత్రం ద్వారాగా నూర్చారు. వరి పనలు తడిసిపోవడంతో రైతులకు గట్టపై వేస్తున్నారు. తుఫాను నేపథ్యంలో ఒకవైపు చిరుజల్లులు మరొకవైపు చలిగాలులు తో ప్రజలు విలవిల్లాడారు. చలి కాలాన్ని మించిన చలివేస్తుండడంతో మండల వాసులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుండి చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి.

ఎఎంఎఎల్ కళాశాలకు పూర్వ విద్యార్థి విరాళం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాల పూర్వ విద్యార్థి ధూళిపాల రామమోగారావు కళాశాలకు పదివేల రూపాయలను చెక్కును విరాళంగా అందజేశారు. కళాశాలలో 1960లో పియుసి 1963లో బిఎస్సి చదివి ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఎస్సీ కెమిస్ట్రీలో చేరి దానిని పూర్తి చేయకుండానే అదే ఆంధ్ర యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌గా పదవీ విరమణ చేశారు.

81వ వార్డులో రాంకీ పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ 81వ వార్డులో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ సోమవారం పర్యటించారు. వార్డుకు సంబంధించిన పలువురు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు.

కార్మిక హక్కుల్ని హరించే

లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలి

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి-అనకాపల్లి : కార్మిక హక్కుల్ని హరించే లేబరు కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ డిమాండ్ చేశారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం పీపుల్స్ ఫర్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో ఫోరం కో కన్వీనర్ జివిన్ కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. నూతన కార్మిక కోడ్ల వల్ల వేతన హక్కు, సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసుకునే హక్కు హరిస్తాయన్నారు. ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగి ఎన్‌కే శాస్త్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల అనుకూల విధానాలను అవలంబించడం సరికాదన్నారు. ఏజెంట్ల యూనియన్ నాయకులు ఎల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెంట్ల యూనియన్ నాయకులు పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెంట్ల కమిషన్లు పెంచాల్సింది పోయి తగ్గిస్తున్నారని దీనిని అందరూ వ్యతిరేకించాలన్నారు. ఈ సదస్సులో వి శ్రీనివాసరావు, జీవిత బీమా ఏజెంట్లు, విశ్రాంత ఉద్యోగులు, సిఐటియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజశర్మ

మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రంలో బిల్లలు మెట్ట సమీపంలో భారీ వాహనాలతో చేపడుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి వెంకన్న సోమవారం పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో దేవరాపల్లిలో రైతులు తమ సొంత పొలాలకు మట్టి తవ్వుకుంటే అనుమతులు లేవంటూ రెవెన్యూ అధికారులు ఫిర్యాదుతో పోలీసులు రెండు నెలలు పాటు వాహనాలను సీజ్ చేసి పోలీసు స్టేషన్లో పెట్టారని తెలిపారు. రైతులు కోర్టు నుండి అనుమతి తెచ్చు కునేంతవరకు వాహనాలు ఇవ్వ లేదని గుర్తు చేశారు. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం కొరకు భారీ వాహనాలు పెట్టి మట్టి తరలించుకు పోతుంటే, జిరాయితీ భూములని, తాము అనుమతి ఇచ్చామని తహశీల్దార్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మట్టి తవ్వకాలు చేపట్టిన వారికి ఇచ్చిన అనుమతి, ఇచ్చిన పేపర్స్ ఎండార్సుమెంటు రూపంలో ఇవ్వాలని, లేదంటే వెంటనే మట్టి తవ్వకాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

ప్రజాశక్తి-కశింకోట : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కశింకోటలో సోమవారం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలం నుండి సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికులకు చనిపోయిన వారికి, డెలివరీలకు, వివాహాలకు, ప్రమాదాలకు గురైన వారికి, సంక్షేమ పథకాలను ఆపివేశారని తెలిపారు. కూటమి నేతలు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా కార్మిక సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించి సంక్షేమ పథకాలను కార్మికులకు అందజేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని, కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, కొండబాబు, సత్యారావు, మహేష్, మల్లేష్, అప్పారావు, నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి డి.డి.వరలక్ష్మి పాల్గొన్నారు.

గంటా సతీమణి శారదమ్మను కలిసిన గొంతిన

ప్రజాశక్తి-కశింకోట : భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారదమ్మను టిడిపి కశింకోట మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శారదమ్మను సాలువతో సత్కరించారు. తరువాత జనం మెచ్చిన నాయకుడు గంటా 27 ఏళ్ల రాజకీయ ప్రయాణం పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, నైనంశెట్టి రమణారావు, జేర్రిపోతుల నూకునాయుడు, నారిపల్లి ప్రసాద్, గొంతిన ప్రసాద్ పాల్గొన్నారు.

అదీప్‌రాజ్, దిలీప్ కుమార్‌ను కలిసిన రవికుమార్

ప్రజాశక్తి-సబ్బవరం : రాష్ట్ర వైసీపీ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన గండి రవికుమార్ పెందుర్తి వైసీపీ ఇంచార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పూలగుచ్చాలు అందించి దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు యడ్ల నాయుడు, రవికుమార్ యువసేన పాల్గొన్నారు.

పెదపల్లి చెరువు భూమిని కాపాడాలని నిరాహార దీక్ష

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి పట్టణంలోని పెద్దపల్లి గ్రామంలో చెరువు భూమిని నిషేధిత జాబితాలో చేర్చి ఆక్రమణదారుల చెర నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్దపల్లి, మంత్రిపాలెం, గొల్లలపాలెం గ్రామానికి చెందిన యువకులు యలమంచిలి పాత రహదారిపై నిరాహార దీక్ష చేపట్టారు. చెరువు భూమి 3.20ఎకరాలు 22ఎ నుంచి తొలగించి ప్రైవేట్ వ్యక్తికి అనుకూలంగా మార్చారని, దానిని వెంటనే 22 ఏకే తిరిగి మళ్లీ చేర్చాలని యువకులు కోరుతున్నారు.

న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి పి విజయ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు, ఎయిడ్స్ మహమ్మారిని అవగాహనతోనే దూరం చేయాలగమని, అలాగే ఎయిడ్స్ బాధితులని ధైర్యంగా ఉండేలా చూడటం ద్వారా జీవిత కాలం పెంచవచ్చు చెప్పారు. అలాగే హాస్పిటల్ ఎటువంటి వివక్ష లేకుండా అందరికి సమాన వైద్యం అందేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి వెంకట్రావు ఏజీపీ, బి హరి శంకర్ రావు, డాక్టర్ రాజీ, డాక్టర్ రత్నం, ఆస్పత్రి సిబ్బంది కోర్టు పారా లీగల్ వాలంటరీస్ చిరంజీవి, సియాధుని నాగేశ్వరరావు, ప్రసాదు,సురేష్, కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

రైల్వే ట్రాక్ మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : ఏటా జరిగే మరమ్మతులో భాగంగా యలమంచిలి రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ మరమ్మతులు సోమవారం ప్రారంభించారు. బద్దీలను లేపి పాత కంకర స్థానే కొత్త కంకర వేసే ఆధునిక మిషన్‌తో ట్రాక్‌ను గట్టి పరిచే పనులు శరవేగంగా చేస్తున్నామని సూపర్‌వైజర్ వెంకటేశ్ తెలిపారు. ట్రాక్‌ను గట్టి పరిచే పనుల్లో సుమారు 15 మంది డైలీ మజ్దూర్లు పాల్గొంటారని తెలిపారు. వర్షాలు పడిన అనంతరం ప్రతి స్టేషన్ల పరిధితో ఇటువంటి మరమ్మతులు చేపడతామని ఆయన తెలిపారు.

రామాలయం అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక సంత బయలు ప్రాంతంలో గల ములబంద గోడి రామాలయం అభివృద్ధికి సరగడం గోవిందు, ఉదయ్ దంపతులు రూ. 40 వేలు విరాళాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ములబంద గోడి అధ్యక్షులు శరగడం జగన్, దొడ్డి గణేష్, ఇల్లూరి రామ గణేష్, పెంటకోట ఆది శివ, ఆడారి గోవింద, కర్రి తాతారావు, దాడి మురళి, మల్ల ప్రసాదు, క్రాంతి, ఆడారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆధునిక యుగంలో సెల్‌ఫోన్ల, ఇంటర్నెట్ వినియోగం పెరిగినా, గ్రంథాలయాలు నేటికీ జ్ఞానానికి, విజ్ఞానానికి మూల కేంద్రాలుగా నిలుస్తున్నాయని సంస్కృతి గ్లోబల్ స్కూల్ ఛైర్మన్ పీసపాటి సూర్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన సోమవారం పాఠకులను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రంథాలయాల సందర్శన అనేది అక్షర యజ్ఞంతో సమానమని ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈవో కె.నిశాంత్, శ్రీగౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, ఆర్టీఐ ఉద్యమకర్త సి హెచ్.గణేశ్వరరావు పాల్గొన్నారు.

ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి కార్మిక చట్టాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ విజయ్ కృష్ణన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ పాత కాంట్రాక్టర్ టి వెంకటేశ్వర్లు ద్వారా రావలసిన బకాయి వేతనాలు ఇప్పించి, వారు వద్ద పిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులలో జరిగిన అవకతవకలపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వడ్డాది అప్పలరాజు, నూకరాజు, కిరణ్, వినోద్, ఈశ్వరరావు, ఉమా, దేవి, సింహాచలం, నాగమణి, వెంకట లక్ష్మి, వర లక్ష్మి, కె. లక్ష్మి, పవన్, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల శ్మశాన వాటిక స్థల సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మల్లునాయుడుపాలెం గ్రామానికి చెందిన దళితుల స్మశాన వాటిక సమస్య ఎట్టకేలకు స్థానిక తహసీల్దార్ బి. చిన్నికృష్ణ చొరవ తీసుకొని పరిష్కరించారు. ఈ సమస్య గత 30 ఏళ్లుగా ఉండడంతో ఇటీవల స్థానిక అంబేద్కర్ యువజన సేవా సంఘం ఫిర్యాదు చేయగా, దీనికి స్పందించిన తహసీల్దార్ చిన్నికృష్ణ మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులతో విచారణ చేయించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో మొగలిపురం ఎంపిటీసీ తమరాన బంగారనాయుడు, మొగలిపురం ఇంచార్జి విఆర్ఓ శేఖర్ రావు, సర్వేయర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రైన్ పరిశీలన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం వల్ల మురుగునీరు నిల్వ లేకుండా దోమలతో ఇబ్బందులు ఉండవని ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో తొలిసారిగా దిబ్బిడి గ్రామంలో నిర్మించిన మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. డ్రైన్‌లో నీరు పోసి పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో వరహాలుబాబు, మాజీ ఎంపిటిసి గోన్నాబత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఒ శివ ప్రసాద్

రైతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-వమ్మలిలో ధాన్యం కేంద్రం కొనుగోలు ప్రారంభంలో ఎమ్మెల్యే బండారు

ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి- మాడుగుల:అన్నదాతలు దళారీ వ్యవస్థ నుండి మోసపోకుండా ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి నష్టపోకుండా, రైతు సంక్షేమాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రతి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. మండలంలోని వమ్మలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రైతన్నల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు స్వయంగా ధాన్యం నమూనాలను పరిశీలించి మాయిశ్చర్ చెక్, గ్రేడింగ్ విధానాలను పరిశీలించారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ విధానం, రైతుల రాకపోకలు, కెపాసిటీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తోందన్నారు. ఏ గ్రేడ్ రకానికి 75 కిలోల బస్తాకుగాను రూ.1792, సాధారణ రకం (కామన్) 75 కేజీలకు గాను రూ.1777కు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. క్వింటాకు ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2389 గాను సాధారణ రకం (కామన్) రూ.2369లకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.మాడుగుల మండలంలో ఆరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు జరిగిన 24 గంటల్లోపే చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. కుట్టు, లోడింగ్, రవాణాకు ఒక్క రూపాయి కూడా రైతు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, వమ్మలి కృష్ణాపురం సర్పంచులు సుంకరి సింహాచలం నాయుడు, వడ్డాది చారుమతి దేవి, మండల వ్యవసాయ అధికారి అనసూయ, సివిల్ సప్లై డిటీ రవిబాబు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి -యస్.రాయవరం: మండలం లోని గుమ్ములూరు, పెదగుమ్ములూరు గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎంపిడిఒ పి. మీనాకుమారి, డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. గెడ్డపాలెం, వమ్మవరం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలన చేశారు. అనంతరం ఎంపీడీవో మీనా కుమారి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకారం అందించాలని తెలిపారు.

పరిశీలిస్తున్న అధికారులు

శ్మశాన వాటిక సమస్యపై వినతి

వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో పెద తీనార్ల గ్రామంలో శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ నరసింహమూర్తికి సోమవారం ఆ గ్రామానికి చెందిన మత్స్యకారులు వినతిపత్రం అందజేసారు. గ్రామంలో సుమారుగా 5 వేల మంది వివిధ కులస్తులు నివాసం ఉంటున్నారన్నారు. సర్వే నెంబర్ 123 లో గల స్థలాన్ని శ్మశాన వాటికగా పూర్వం నుండి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సర్వేనెంబర్ 123 లో 1.72 సెంట్లు రాస్తా పోరంబోకు స్థలాన్ని క్రైస్తవులకు శ్మశాన వాటికగా ప్రభుత్వం కేటాయించిందని, ఆ స్థలములో మిగతా కులస్తులు దహన సంస్కారములు చేయుటకు కుదరదని వారు చెబుతున్నారని, ఇటువంటి సమస్య 2017 లో కూడా వచ్చిందని తెలిపారు. అప్పటిలో కొన్ని నెలలపాటు లా అండ్ ఆర్డర్ సమస్య కూడా వచ్చిందని తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. అటువంటి సమస్య మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సర్వే నెంబర్ 123లో గల స్మశాన వాటిక స్థలంను పరిశీలించి గ్రామంలో ఉన్న అన్ని కులస్తులు దహన సంస్కారాలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టి, న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మత్స్యకారులు కె. వెంకటరమణ, బొంది రమణ, మైలపల్లి గిరీష్, బొంది మహేష్,మైలపల్లి కోటి, సూరాడ వెంకటరమణ, మైలపల్లి రాజు, బొంది మహేష్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలు

గొలుగొండలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి శ్యాంకుమార్ ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి, మలేరియా సూపర్వైజర్ పాల్గొన్నారు.

మాడుగుల:యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని మాడుగుల సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నాయుడు సూచించారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి, జయలక్ష్మి పాల్గొన్నారు.

రావికమతం: మండలంలో కొత్తకోట పిహెచ్సి వైద్యాధికారినీ సురేఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవంపై ర్యాలీ, అవగాహన సదస్సులను నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి రామారావు, హెచ్.వి ఎర్రమ్మ, ఫార్మసిస్ట్ పద్మ పాల్గొన్నారు.

సబ్బవరం : అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక 50 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. అయ్యన్న డిగ్రీ కాలేజీ విద్యార్థులు వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థులు ఆసుపత్రిలో గల ఐసిటిసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యులు కోటేశ్వరరావు, సంతోష్ కుమార్, విజయలక్ష్మి, రమ వైదేహి, రోజారాణి, ఐసిటిసి కౌన్సిలర్ కె.దేముడుబాబు, గంగునాయుడు పాల్గొన్నారు.

మధురవాడ : మారికవలస గాయత్రి విద్యాపరిషత్, మ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రొఫెసర్ ఎవి సురేష్, ఎమ్మెస్ రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

అనందపురం: : వేములవలస కూడలిలోఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం. కారుణ్య కేన్సర్,ఎయిడ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కరపత్రాలను పంచుతూ అవగాహన కల్పించారు. తగు జాగ్రత్తలతో ఎయుడ్స్‌ను దూరం చేసుకోవచ్చని యూనియన్ సభ్యులు అన్నారు.

తగరపువలస : చిట్టివలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి.శ్రీవాణి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వక్తృత్వ, క్విజ్, రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బి.స్వర్ణలత, సౌజన్య. డాక్టర్ సుదాంశ, ప్రభాకర్, విజయ, సీతన్నాయుడు, . నాగరాజు, లక్మి నారాయణ పాల్గొన్నారు

కలెక్టరేట్ : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలనా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఎయిడ్స్ బారిన పడిన చిన్నారులతో కలసి అల్పాహారం తీసుకున్నారు. పిల్లలతో మాట్లాడి చదువు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎయిడ్స్‌ను తరిమి కొట్టడానికి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి సహకారం అందించాలని కోరారు.

సీనియర్ సివిల్ జడ్జి డిఎల్ఎస్ఎస్ సెక్రటరీ ఆర్.సన్యాసినాయుడు మానవహారం ప్రారంభించి మాట్లాడారు. ఎయిడ్స్ నివారణలో ఉత్తమ సేవలు అందించిన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

ఐవి, ఎయిడ్స్ నివారణ, బాధితులకు చికిత్స అందించడంలో విశేష కృషిచేసినందుకు కెజిహెచ్ వైద్య నిపుణులకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సోమవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ వాణి పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : వాల్తేరు డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అధ్యక్షతన డిఆర్ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.శరత్‌బాబు, ఎడిఆర్ఎం ఇన్‌ఫ్రా ఇ.శాంతారాం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక సిహెచ్‌సి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌సిసి విభాగం సంయుక్తాధ్వర్యంలో అవగాహన ర్యాలీని కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ ఎం ఫణికుమార్ ప్రారంభించారు. మెయిన్ రోడ్డు మీదుగా గంటస్తంభం వరకు విద్యార్థులు, వైద్యసిబ్బంది ర్యాలీ, అక్కడ మానవహారం నిర్మించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి రామ్‌ప్రసాద్, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె సూరిబాబు, అధ్యాపకులు ఎస్ రామమూర్తి, ప్రసన్నలక్ష్మి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె విద్యాసాగర్ పాల్గొన్నారు.

భీమిలిలోని ర్యాలీలో డాక్టర్ ఫణి కుమార్, సిబ్బంది

పరిశోధన కేంద్రాన్ని సందర్శిస్తున్న విద్యార్థులు

వ్యవసాయ పరిశోధనా కేంద్రం సందర్శన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా సోమవారం అనకాపల్లిలో ఆచార్య ఎన్ .జి.రంగా వ్యవసాయ విద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. పరిశోధనా కేంద్రం చీఫ్ సైంటిస్ట్ ఉమామహేశ్వరావు విద్యార్థులకు పరిశోధన కేంద్రంలో అమలు జరుగుతున్న వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో

ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు

ప్రజాశక్తి నక్కపల్లి:నక్కపల్లి జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలను ఎంపీడీవో బి చైతన్య ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. దీని ప్రభావంతో మరింత ఉత్సాహంగా తరగతిలో విద్యా బోధన ఉంటుందన్నారు. ఆటలు పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎంఈఓ లు కే.నరేష్, రుత్తల నాగన్నదొర, పాఠశాల హెచ్.ఎమ్. పి.విజయ, శ్రీలక్ష్మి పోటీలను పర్యవేక్షించారు.

రోగులకు పండ్లు పంపిణీ

పండ్లు ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:పాయకరావుపేట నియోజక వర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు మధు తెలిపారు . సోమవారం ఉదయం ఆయన మాట్లాడుతూచ కంబాల జోకులు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంచిపెట్టినట్టు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో కరి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ అప్పన్న, గోవిందు, వియ్యపు సింహాద్రి, శేషు, నాయకులు పాల్గొన్నారు.

వరి పొలాలు పరిశీలన

పరిశీలిస్తున్న శ్రీదేవి, రాజ్‌కుమార్

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని చినపాచీల, కొమర గ్రామాలలో వ్యవసాయ శాఖ నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి, కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజకుమార్ సోమవారం పర్యటిం చారు. క్షేత్ర స్థాయిలో వరి పొలాలను సందర్శిం చారు. పొలాల్లో తెగులును గుర్తించామన్నారు. సొంత విత్తనం వాడిన పొలాలలో ఈ పరిస్థితి ఎక్కువగా నెల కొందన్నారు.తక్కువ ఉష్ణోగ్రతతో ఈ తెగులు ఎక్కువగా చూపుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమేష్ బాబు, కొమిర సచివాలయ అగ్రికల్చరల్ అసిస్టెంట్ కామేష్ పలువురు పాల్గొన్నారు.

కారిడార్ నిర్వాసితుల ఆందోళన

- ఇళ్లకు రీ సర్వే చేసి పరిహారం పెంచి చెల్లించాలి
- వివాహితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఇళ్లకు రీ సర్వే చేసి పరిహారం పెంచి చెల్లించాలని, వివాహితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చేపట్టిన భూసేకరణలో చందనాడ పంచాయతీ తమ్మయ్యపేటలో గృహాలకు పరిహారం చెల్లించుటకు గాను అధికారులు చేపట్టిన సర్వే అశాస్త్రీయంగా చేపట్టడంతో తక్కువగా అంచనా వేయడంతో నష్టపరిహారం తక్కువగా వచ్చిందన్నారు. దీంతో నిర్వాసితులు నష్ట పోయారన్నారు. అధికారులు నిబంధనలు పాటించకుండా, వారికి నచ్చిన విధంగా సర్వే చేసి, నిర్వాసితులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇల్లు నిర్మాణాలకు సంబంధించి పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకుని నిష్పక్షపాతంగా ఇళ్లకు రీ సర్వే చేపట్టి పరిహారం పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. వివాహమైన ఆడపిల్లలకు, మేజర్లైన మనవడు, మనవరాళ్ళ కు కూడా ఆర్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలన్నారు. అనంతరం తహసిల్దార్ నరసింహామూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చందనాడ ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, నాయకులు తళ్ల భార్గవ్, గోవిందరావు, చిన్ని, రోహిణి రాణి, గోపమ్మ, ఈశ్వరమ్మ, దార బాబు, చంటమ్మ,రమణ, వీరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

పిఎంఎవైపై దరఖాస్తుల గడువు పొడిగింపు

-హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట, వడ్డాది : ప్రధానమంత్రి ఆవాస్ యోజన హౌసింగ్ స్కీం మంజూరు కోసం దరఖాస్తు గడువును ఈ నెల 14 వరకు పొడిగించినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు తెలిపారు. వడ్డాదిలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో స్థలం ఉన్నవారికి ఇళ్ల స్కీం, స్థలం లేని వారికి స్థలంతో ఇళ్లు కూడా మంజూరు చేస్తామని పేర్కొన్నారు. గత నెల 30తో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు గడువు పొడిగించిందన్నారు. అర్హత కలిగిన వారు సచివాలయాలలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. 2028 కల్లా రాష్ట్రంలో నిరుపేదలందరికీ ఇల్లు నిర్మిస్తామన్నారు.

కృష్ణదేవిపేట ఎస్ఐగా రుషికేశ్వరరావు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని కృష్ణదేవిపేట ఎస్సైగా వి.రుషికేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి జిల్లా పోలీస్ కంట్రోల్ నుంచి ఈయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధుల్లో మరింత పారదర్శకత, ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటానన్నారు.

సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధి హామీపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సీహెచ్.నాగాపురం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పథకం కార్యకలాపాలపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఉపాధి పనులు, వ్యయాలు, బిల్లులు, ఓచర్లు, మస్టర్ రోల్స్ వంటి అంశాలను ఆడిట్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహదం చేస్తోందన్నారు., పారదర్శకత కోసం సోషల్ ఆడిట్లు కీలకమని ఆయనన్నారు. ప్రభుత్వ నిధులు నిజమైన లబ్ధిదారులకు చేరేలా గ్రామ పంచాయతీ కృషి చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి: రావికమతం: మానసిక ఉల్లాసానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని యోగ ఉపాధ్యాయుడు బోరుగొండ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని కొత్తకోట విద్యాంజలి పాఠశాలలో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 6:00 వరకు ఒక గంట యోగ క్లాసులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ఆడ, మగ అన్న భేదం లేకుండా అందరూ హాజరు కావచ్చునని ఆయన తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అనేక రకాల ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, వ్యవసాయ పనుల్లో నిమగ్నమై మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఒత్తిళ్ల నుంచి బయట పడేందుకు యోగ ఒక సాధనగా ఉపయోగించుకోవాలన్నారు.

శిక్షణ ఇస్తున్న టీచర్

పాడి రైతుల నిరసన

ప్రజాశక్తి -మాడుగుల:పాల కేంద్రాలలో పాడి రైతులకు ఆంక్షలు విధించడంపై పలువురు రైతులు మాడుగుల హెరిటేజ్ పాల కేంద్రం వద్ద పాలకేన్లు పట్టుకొని సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ,పాడి రైతులను ఆదుకోవలసిన డైరీ నిర్వాహకులే ఐదు నిమిషాలు ఆలస్యం అయితే పాలు వెనక్కి తీసుకోమని వెళ్ళిపొండి అంటూ సూటిగా చెప్తు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.15 రోజులకు ఒకసారి నగదు వస్తుందని ఆశతో డైరీలకు పాలను పోస్తే ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పాలకు బయట మార్కెట్లో 80 నుండి 100 రూపాయలు ఉంటే డైరీలో మాత్రం గేదె పాలు 1 లీటర్ 40 నుండి రూ.60, ఆవు పాలు 30 నుండి 45 రూపాయలు మధ్యలోనే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నానా అష్ట కష్టాలు పడి పాలు పట్టుకు వచ్చిన రైతులకు న్యాయం చేయాలన్నారు.

నిరసన చేపడుతున్న పాడి రైతులు

పరామర్శిస్తున్న అనురాధ

ఉమాదేవికి అండగా ఉంటాం

వైసిపి మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అనూరాధ

ప్రజాశక్తి-యస్ రాయవరం:మండలంలోని పెదగుమ్ములూరులో జ్యోతి ల్యాబ్ యజమాని ఉమాదేవికి అండగా ఉంటామని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జోన్ 1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనూరాధ తెలిపారు. సోమవారం సాయంత్రం పెదగుమ్ములూరులో ఆమె స్వగృహంలో కలిసి ల్యాబ్ మూసివేతకు కారణాలను ఉమాదేవిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌కు సంబంధించిన పత్రాలు అన్ని చూపించినప్పటికీ, తాను బల్క్ డ్రగ్ పార్క్ కి గుర్రాజుపేటలో తన భూములు ఇవ్వనన్నందున ఉద్దేశ్య పూర్వకంగా సీజ్ చేసినట్లు ఉమాదేవి తెలిపారు. అన్ని అనుమతులు వున్న ల్యాబ్‌ను సీజ్ చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు లోచల సుజాత, ఉపాధ్యక్షురాలు శీలం నదియా, మరిపల్లి శోభ, జనరల్ సెక్రటరీ తేగాడ లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సుందరలత, నియోజకవర్గం అధ్యక్షురాలు సీతారత్నం పాల్గొన్నారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:మండల కేంద్రంలోని స్థానిక బేతేలు సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను కమ్యూనిటీ భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఎస్ సుదర్శన్ కేట్ చేసి సంఘస్తులకు పంచి పెట్టారు.

ఘనంగా జివిఎంసి 20 వసంతాల వేడుక

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జివిఎంసి సోమవారం 20 వసంతాల వేడుకలను నిర్వహించారు. నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, డిసిఆర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులతో కలిసి మేయర్ పీలా శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. అనంతరం జివిఎంసికి సకాలంలో బాధ్యతతో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించిన ఆస్తిపన్ను దారులను 'విశాఖ ప్రగతి బంధు' పేరుతో అభినందించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు.

ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, విశాఖపట్నం అభివృద్ధికి సహకరిస్తున్న ఆస్తి పన్ను చెల్లింపుదారులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ విశాఖపట్నంలో 3,600 కిలోమీటర్ల రోడ్లు, కాలువలు విస్తరించి ఉండగా, వాటిని నిత్యం పరిశుభ్రతతో తీర్చిదిద్దడం వల్ల విశాఖ నగరం మరింత అందంగా కనబడుతుందన్నారు. అధికారులు పాలకమండలి ముందస్తు చర్యలతో అనేక విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొందని తెలిపారు.

జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, దేశంలో విస్తీర్ణం పరంగా అతిపెద్ద నగరాలలో మొదటిది ఢిల్లీ అని, రెండవది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అని తెలిపారు. ఇంత పెద్ద నగరంలో ప్రజలకు సంక్షేమం, మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించేందుకు జివిఎంసి రెవెన్యూ ఎంతో అవసరం అని చెప్పారు. గ్రేటర్ విశాఖ 20 వసంతాలు పూర్తయిన సందర్భంగా జివిఎంసికి సకాలంలో పన్నుల చెల్లించిన వారిని ఆరు కేటగిరీలుగా గుర్తించి సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్‌ఆర్‌యు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రాజమణి, జివిఎంసి అదనపు కమిషనర్ రమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతలు వీరే

ఇనిస్టిట్యూషన్ విభాగంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, ఎస్సార్ స్టీల్ లిమిటెడ్, టెక్ మహీంద్రా లిమిటెడ్, వ్యక్తిగత విభాగంలో కె.కుమార్‌రాజా, వై.వెంకటరాజశేఖర బాబు, కె.జగదీశ్వరరావు, ఎప్రిషేషనల్ కేటగిరిలో ఆర్.చంటి, వై.నాగరత్నం, డి.ధర్మవతి, సీనియర్ సిటిజన్ కేటగిరిలో పి.శ్రీనివాసరావు, ఆర్‌విజి రామశాస్త్రి, ఎం.వీరినాయుడు, కెఎస్‌ఆర్.మూర్తి, ఉత్తమ వార్డు కేటగిరిలో శరగడం రాజశేఖర్ (56 వార్డు), ఆర్.త్రివేణివరప్రసాదరావు (93వ వార్డు), ముక్క శ్రావణి (26వ వార్డు)లను సన్మానించారు.

తుపానుతో అన్నదాతల్లో కలవరం

మాడుగులలో నూర్పుస్తున్న రైతులు

ప్రజాశక్తి-రోలుగుంట:దిత్వా తుపాన్ కారణంగా మండలంలోని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వరి సాధారణ విస్తీర్ణం 1565 హెక్టార్లు కాగా ఆగస్టు మొదటి వారంలో కొంత మందకొడిగా నాట్లు పడినా చివరి వారంలో వర్షాలు బాగా కురవడంతో పూర్తిగా నాట్లు వేశారు. తెలిక రకాలైన సాంబమసూరి, సోనామసూరి, స్వర్ణరకాలు పూర్తిగా పంట కోతకు వచ్చింది. ఆదివారం నుండి వస్తున్న ఈదురుగాలులకు, పడుతున్న చినుకులు వరికోతలతో వారు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివరి దశలో ఉండటంతో ఏమి అవుతుందోనని రైతులు మాదనపడుతున్నారు.

మాడుగుల:దిత్వా తుపాను హెచ్చరికల నేపథ్యంలో పొలాల్లో కోసిన ధాన్యాన్ని కాపాడుకు నేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. యంత్రాల కొరత ఉన్నప్పటికీ అవకాశం ఉన్నంత వరకు వరి కోతలు ముమ్మరంగా చేపట్టారు. ఆదివారం రాత్రి కురిసిన చిరుజల్లులకు ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకునే పనిలో పడ్డారు. కొన్ని గ్రామాలలో రైతులు వరి కుప్పలు పెట్టుకునేందుకు రాత్రి సమయంలో వరి కుప్పలు వేశారు. చిరుజల్లులు పడడంతో హడలిపోయారు. కొంతమంది రైతులు హుటాహుటిన ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. బరకాలు కప్పి ధాన్యాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. ఇప్పటికే మొంథా తుపానుతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులు, మరో మారు తుఫాన్ హెచ్చరికలతో చేతికందిన పంటను కాపాడుకునేం దుకు నానా పాటలు పడుతున్నారు.

రోలుగుంటలో పండిన వరి పైరు